




Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 92
సంచిక : 216
పేజీలు : 3
ఆదివారం, ఏప్రిల్ 19, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN




## మలబార్ గోల్డ్, డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం

టీ మీడియా, ఏప్రిల్ 18 ,ఖమ్మం :మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ను మేయర్ పునుకొల్లు నీరజ , కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ , డాక్టర్ రాధిక , డాక్టర్ కూరపాటి ప్రీతి మరియు కస్టమర్ అంచుమల్ల స్వర్ణ , శ్రావ్య లు ప్రారంభించారు . ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం "మైన్" ధ్రువీకరించిన వజ్రాభరణాలు , వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, "ఎరా" అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, "ప్రెష్యా" జాతిరత్నాభరణాల సముదాయం, "ఎత్నిక్స్" హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు , "జోల్" అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకునే విధంగా ఉన్నాయన్నారు . "డివైన్" భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం "స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు . ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ ఖమ్మంలో 17 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ షో ప్రదర్శించబడతాయన్నారు . మలబార్ గోల్డ్ ఢ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది .

## కొణిజర్ల వ్యవసాయ శాఖ ..

# అక్రమాలకు అడ్డా ?

**-5 ఏళ్ల పాతుకుపోయిన వ్యవసాయ అధికారి.**

**మొక్కజొన్న కొనుగోళ్లలో అధికారులు ఇష్టారాజ్యం.**

**-రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న రైతన్న**

**టీ మీడియా, ఏప్రిల్ 18, కొణిజర్ల:**రైతన్న శ్రేయస్సుకోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యవసాయ శాఖలో కొందరు అధికారులు, తమ నిబంధనలు తుంగలో తొక్కి అడుగడుగునా అక్రమాలకు చోటు కల్పించి, కష్టజీవుల శ్రమను యమ దర్జాగా దోచుకుంటున్నా సంబందించిన ఉన్నతాధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న కొణిజర్ల మండల వ్యవసాయ అధికారులు తీరుపై స్థానిక రైతులు అగ్రహించి రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తున్న దుస్థితి నెలకొంది.రైతులు పండించిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం ఆదేశాలతో సొసైటీల ద్వారా కొనుగోలు చేస్తున్నా..అందులో పని చేస్తున్న కొందరు,నాయకుల పలుకుబడికి అడుగులకు మాడుగులొద్దుతూ అక్రమాలకు రోడ్లు వేస్తూ .గన్నీ సంచులు, కాటాలు, లారీల కేటాయింపుల్లో నచ్చినట్లు వ్యవహారిస్తూ ఉండడంతో అధికారులు తీరుపై రైతులకు విమర్శలు చేస్తూ ఆందోళన చేస్తున్నారు.ఇదంతా స్థానిక వ్యవసాయం మంత్రి ప్రతినిధ్యం వహిస్తున్న జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కొణిజర్ల మండలంలో అడ్డు అదుపులేకుండా అక్రమాల వ్యవహారంపై రైతులు గోస పెడుతూ..వ్యవసాయ మంత్రి సారూ మారైతు గోస పట్టాదా.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఇప్పటికైనా మంత్రి





వర్యులు స్పందించి మొక్కజొన్న కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై ద్రుష్టి సారించి, మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచి, లారీల కొరత తీర్చి, సకాలంలో తరలించేలా చెర్యలు తీసుకోని,ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

**మండల వ్యవసాయ శాఖలో అస్తవ్యస్త పాలన...**

ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసిన మండల వ్యవసాయ అధికారి తీరుపై రైతు లోకం భగ్గుమంటోంది. నిబంధనల ప్రకారం జరగాల్సిన బదిలీలకు తూట్లు పొడుస్తూ, తన కుర్చీని వదలనంటున్న అధికారి వ్యవహారశైలిపై మండలంలో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ అధికారి అయినా నిర్దిష్ట కాలం (టెన్యూర్) ముగిసిన తర్వాత బదిలీ కావాల్సి ఉంటుంది. కానీ, కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి మాత్రం ఇక్కడే 'పాతుకుపోయారు'. దీర్ఘకాలంగా ఒకే చోట కొనసాగుతుండటంతో స్థానిక రాజకీయాలను, అధికార వ్యవస్థను తన గుప్పిట్లోకి తెచ్చుకున్నారనే ఆరోపణలు

మిగతా 3లో

# వానకాలం సాగుకు పూర్తి సన్నద్ధత

**-నాణ్యమైన విత్తనాల సరఫరాపై స్థ దృష్టి**

**-సమీక్షలో చైర్మన్ అన్వేష్ రెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 18 ,ఖమ్మం :**రాబోయే వానకాలం సీజన్ను దృష్టిలో ఉంచుకొని రైతులకు సమయానికి నాణ్యమైన విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విత్తన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతుల నుంచే విత్తనోత్పత్తి చేపట్టి, ఆధునిక ప్రయోగశాలల్లో నాణ్యత పరీక్షలు పూర్తి చేసిన తర్వాతే ధృవీకరిత విత్తనాలుగా మార్కెట్లో విడుదల చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా నకిలీ విత్తనాల సమస్య తగ్గి, రైతులకు మెరుగైన దిగుబడులు లభిస్తాయని అన్నారు.వానకాలం సీజన్కు సంబంధించి జిల్లాలో వరి సాగుకు సమగ్ర ప్రణాళిక రూపొందించామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 వంటి సన్న రకాలతో పాటు కెఎన్ఎం 118, ఎమ్టియు 1010 వంటి దొడ్డు రకాల విత్తనాలు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వం అనుమతించిన, ధృవీకరించిన విత్తనాలనే విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వరి తో పాటు జిల్లాలో సాగు చేసే పెసర, మినుము మరియు కంది పంటల విత్తనాలను కూడా సమృద్ధిగా సరఫరా చేస్తామని తెలియజేశారు.సహకార సంఘాల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుతం పచ్చిరొట్ట విత్తనాల విక్రయంపైనే అధికంగా దృష్టి పెట్టి, ఇతర పంటల విత్తనాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. అన్ని రకాల విత్తనాలు రైతులకు సులభంగా అందేలా సేవాభావంతో పాటు వాణిజ్య దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు అనుగుణంగా కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు ఏర్పాట్లు



పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ వానకాలం సీజన్ కి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను (జీలుగ, జనుము, పిల్లిపెసర) సకాలంలో కావలసినంత పరిమాణం లో సరఫరా చేస్తామని తెలియజేశారు.అలాగే త్వరలో అమలులోకి రానున్న నూతన విత్తన చట్టం రైతులతో పాటు నిజాయితీ గల డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని పేర్కొన్నారు.

## తుమ్మలకుంట చెరువు వివాదం మరింత ముదిరింది

**మరోసారి ఉద్రిక్తత**



3లో...




## కొణిజర్ల మండలంలో చారిత్రాత్మక హిందూ సమ్మేళనం

**టీ మీడియా, ఏప్రిల్ 18, కొణిజర్ల :**మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో నిర్వహించనున్న "హిందూ సమ్మేళనం"కు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. హిందూ ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ సమాజంలో ఏకాత్మతా భావాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం తనికెళ్ల మెయిన్ రోడ్డు సాక్షి ఆఫీస్ ఎదురుగా 19 (ఆదివారం)సాయంత్రం 6:00 ప్రారంభం అవుతుందని. దీనికి విశిష్ట అతిథిగా రామడుగు నరసింహాచార్య స్వామి ,ముఖ్య అతిథిగా సంకేపల్లి కీర్తనా ,ముఖ్య వందేమాతరం రవీంద్రరెడ్డి పాల్గొంటున్నట్లు ప్రకటించారు.ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు పిలుపునిచ్చారు.



## వాహన చోదకులు నియమాలు పాటించాలి.

**టీ మీడియా ,ఏప్రిల్ 18, కూసుమంచి.:**ప్రయాణములో వాహన చోదకులు (వాహనము నడుపు వారు) రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలని కూసుమంచి సిఐ సంజీవ్ సూచించారు. శనివారం కూసుమంచి గట్టు సింగారం లో అరైవ్ అలైవ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంగ్ సైడ్ ఆపోజిట్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ చేస్తూ , తమకు, ఎదుటివారి ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకోకూడదని హితువు చెప్పారు. కారు డ్రైవర్సు సీటు బెల్ట్ ని విధిగా పెట్టుకొని డ్రైవ్ చేయాలని చెప్పారు. రోడ్డు నియమాలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకొని, ఎదుటివారి ప్రాణాలను రక్షించిన వారవుతారని సి ఐ సంజీవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎస్సై నాగరాజు హెడ్ కానిస్టేబుల్ శ్యాంసన్, కానిస్టేబుల్ కిషోర్, గట్టు సింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం తదితరులు పాల్గొన్నారు.



## పోషణ్ పక్వాడతో గ్రామంలో పోషకాహారంపై చైతన్యం

### అంగన్వాడీ కేంద్రంలో విభిన్న కార్యక్రమాలు

**టీ మీడియా,ఏప్రిల్18,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం వెంకట్యా తండా పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టగా,గర్భిణీ స్త్రీలకు సంప్రదాయంగా శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధమ్మ మాట్లాడుతూ....పిల్లలు, మహిళల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దూరం చేసుకోవచ్చని సూచించారు.ముఖ్యంగా చిన్నారుల ఎదుగుదలకు పాలు,గుడ్లు,పండ్లు,కూరగాయలు వంటి ఆహారం అవసరమని చెప్పారు.పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామ ప్రజలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలు గ్రామస్థుల్లో మంచి స్పందన పొందుతున్నాయని,భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలను కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యురాలు హిమబిందు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త రాధా, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# ఏళ్ల తరబడి నిర్మాణ దశలో మపంచాయతీ భవనం

### ఏఈ, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

### సర్పంచ్ రమాదేవి, మల్లి బాబు యాదవ్

**టీ మీడియా ఏప్రిల్ 18 కామేపల్లి:**పంచాయతీరాజ్ శాఖ అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం బేస్ మెంట్ స్థాయిలో ఉన్నప్పటికీ బిల్లులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై అధికారులపై చర్యలు తీసుకోవాలని రుక్కి తండ గ్రామ ప్రజలు శనివారం నాడు కామేపల్లిఎండిఓ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఎండిఓ వెంటనే స్పందించి కామేపల్లి మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ సర్పంచ్ రమాదేవి, మండల అధికారుల సమక్షంలో నాటి పంచాయతీరాజ్ ఏఈ కి ఫోన్ చేసి గ్రామపంచాయతీ కార్యాలయం యొక్క పూర్తి వివరాలను, బిల్లుల మంజూరికి సంబంధించిన పత్రాలు గురించి అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని సమాచారం.

ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ఏళ్ల తరబడి బేస్ మెంట్ లెవల్ లో ఉన్న భవనాన్ని వెంటనే నిర్మాణం చేయాలని రుక్కి తండా సర్పంచ్ గుగులోతు రమాదేవి, మల్లి బాబు యాదవ్ అధికారులను కోరారు. గ్రామపంచాయతీ భవనం లేక స్థానిక పాఠశాల భవనంలో సమావేశాలు చేసుకోవడం జరుగుతుందని, నిర్మాణం చేద్దామనుకుంటే స్థలదాత అడ్డం తిరుగుతూ, నాకు ఆరోజు భూమి పరిహారం కింద ఇస్తానని చెప్పి, ఏమి ఇవ్వలేదని, ఎలాంటి అగ్రిమెంటు చేయించుకోలేదని, ఆ స్థలంలో నేను ఇల్లు కట్టుకుంటానని చెబుతున్నాడని,

స్థలదాత అగ్రిమెంట్ లేకుండా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, పంచాయతీ భవన నిర్మాణం ఎలా చేపట్టారని, బిల్లులు ఎలా మంజూరు చేశారని రుక్కితండా గ్రామ ప్రజలు ఎండిఓ ను నిలదీయడం జరిగింది. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రత్యేకంగా గ్రామపంచాయతీభవన నిర్మాణముల కొరకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. కానీ



అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్లక్ష్యం చేశారని ఉన్నతాధికారులు వీటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, గుగులోత్ కిషన్ కురసం రామ్మూర్తి, బానోత్ అశోక్ జాటోత్ సాయికుమార్, ఉబ్బని బాబు బానోతు దాన్యా నాయక్, లాకావత్ రాములు, కురసం రవి, ముత్తబోయిన సత్యనారాయణ చిన్నబోయిన కృష్ణ, చిన్నబోయిన కుమార్, ఎజ్జు సతీష్, బొమ్మగాని సుఖేందర్, కోట రాజా గుంట్ల వెంకటేష్, కొంకట్ల భద్రయ్య, గుగులోత్ రవి మేకల మల్లికార్జునరావు లాకావత్ నెహ్రూ, లాకావత్ నరేష్ బానోత్ దేవ్ సింగ్, మాలోత్ వీరన్న మరియు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలందిస్తున్న ఆంధ్ర బ్యాంక్

### -ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ అనిత

**టీ మీడియా, ఏప్రిల్ 18 , ఖమ్మం రూరల్:**జిల్లాలోనే వరి కొనుగోలు కేంద్రాలలో నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకున్న ఏకైక సొసైటీ టేకులపల్లి ఆంధ్ర బ్యాంక్ సొసైటీ... రైతులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ వారు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఎగుమతి చేస్తూ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఏదులాపురం మున్సిపాలిటీ చైర్మన్ అనిత అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ డివిజన్ లోని గుర్రాలపాడు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నాకు పదవి వచ్చి ఆరు నెలలు కూడా కాలేదు.. కానీ ఈ సొసైటీ గురించి నేను గతంలోనే విన్నాను. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనునిత్యం వారికి అండగా ఉండి వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. బ్యాంక్ ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు సెంటర్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం హర్షించదగ్గ విషయం. రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .

**దళారుల మాటలు నమ్మొద్దు**

రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకండి.. రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. రైతులకు ఎప్పటికప్పుడు కావలసిన ప్రతి అవసరాన్ని తీర్చే ప్రభుత్వం మనది. మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దగ్గరకు తీసుకురండి. పరిష్కారమయ్యే దిశగా బ్యాంకు సిబ్బందితో, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాను.

**మిగిలిన సెంటర్ తో పోలిస్తే మా సెంటర్ భేష్**

**కౌన్సిలర్ బుర్ర మహేష్**

నేను రైతు బిడ్డను... రైతులు పడే కష్టాన్ని నా చిన్నతనం నుండి నేను చూస్తున్నాను. నేను కూడా గత 10 ఏళ్ల నుండి వ్యవసాయం చేస్తున్నాను. మిగిలిన సెంటర్లతో పోలిస్తే మా సొసైటీ నూటికి నూరుపాళ్ళు చాలా గొప్పది. దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులు తీసుకొని వచ్చిన ధాన్యానికి కొర్రీలు పెడుతూ వారిని ముప్పు తిప్పలు



పెడతారు కానీ మా దగ్గర అలాంటిది జరగదు.. రైతు వ్యవసాయ భూమి మా పరిధిలో లేకున్నా ఈ కేంద్రానికి తీసుకొని వస్తే ఆ వడ్లను కూడా మా సొసైటీ ఎగుమతి చేస్తుంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ తాసిల్దార్ వినయేందర్ రెడ్డి, ఐదవ వార్డ్ కౌన్సిలర్ బానోతు ప్రసాద్, బ్యాంక్ సీఈఓ బుర్ర అశోక్, పి పి సి ఇంచార్జ్ శేఖర్ రెడ్డి, ఏఈఓ ఆదర్శ్, వీఆర్వో వీరబాబు, రైతులు దొడ్డ శ్రీనివాసరావు, దొడ్డ చంద్రయ్య, కుర్నావెంకలు తదితరులు పాల్గొన్నారు



## వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### కారేపల్లి మండల వీవోఏ కార్యవర్గం ఎన్నిక

**టీ మీడియా,ఏప్రిల్18,సింగరేణి(కారేపల్లి):** సెర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఐకేపీ వీవోఏ సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.శనివారం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో వీవోఏల యూనియన్ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలపై పని భారం రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, అందుకు తగిన వేతనం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం రూ.25 వేల వేతనం ఇవ్వాలని, అర్హత కలిగిన వీవోఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు.జీవో నెం.58ను సవరించి గౌరవ వేతనం విధానం రద్దు చేసి, వేతనాలను నేరుగా వీవోఏల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని సూచించారు.అదనంగా రూ.10 లక్షల బీమా సౌకర్యం, రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన డ్రెస్ కోడ్, ఐడి కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే వీవోఏలకు ట్యాబ్‌లు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించి, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక**

సింగరేణి మండల వీవోఏ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కుర్ర శ్రీనివాసరావు, కార్యదర్శిగా ధారావత్ సంగీ, కోశాధికారిగా పప్పుల నిర్మల, ఉపాధ్యక్షులుగా ధారావత్ బుజ్జి, సహాయ కార్యదర్శిగా తురపాకా విజయనిర్మల, గౌరవ అధ్యక్షురాలిగా ఇరప సుహాసిని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బర్మావత్ కోమురయ్య, రమాదేవి, ప్రచార కార్యదర్శిగా కొలిశెట్టి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా ఎలుక లాజర్‌ను ఎన్నుకున్నారు.

## ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

**టీ మీడియా ,ఏప్రిల్ 18, అశ్వరావుపేట:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జాగృతి అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు నవ యువ నాయకుడు లాయర్ సొడెం వెంకట్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భవ సంబంధించిన వాల్ పాస్టర్ ఆవిష్కరణ దమ్మపేట వినాయక ఫంక్షన్ హాల్ నందు ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు డి. వీరన్న మరియు అడ్వకేట్ మత్తే సతీష్, మాజీ సర్పంచ్ తాటి పోతురాజు, వాసం పోలయ్య, కుర్సం రాంబాబు,కె.కేశవ్ గౌడ్, తగరం రాంబాబు, వి. రవి, లకావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం తదనంతరం జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న మాట్లాడుతూ ఏప్రిల్ 25,2026న ఉదయం 8 గంటలకు జరగబోయే పార్టీ ఆవిర్భావ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, అనంతరం కొత్తగా పలువురు నాయకులు మరియు కార్యకర్తలు తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. వారిలో కాకా బాబురావు, కుర్సం సతీష్, పానుగంటి లోకేష్, సంగం కృష్ణమూర్తి కూడా ఉన్నారు..



## తుమ్మలకుంట చెరువు వివాదం మరింత ముదిరింది

**టీ మీడియా,ఏప్రిల్18,సింగరేణి(కారేపల్లి):** కారేపల్లి మండలం దుబ్బతండా పరిధిలోని తుమ్మలకుంట చెరువు వివాదం మరోసారి ఉద్రిక్తతకు దారి తీసింది. శనివారం గ్రామానికి చెందిన కొంతమంది చెరువులోకి దిగి పెద్ద ఎత్తున చేపల వేట చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.చెరువులో చేపలను పట్టుకొని తీసుకెళ్లడంతో, చెరువులో భాగస్వామ్యం ఉన్న పట్టాదారులు పోలీసులను ఆశ్రయించారు.తుమ్మలకుంట మత్స్యకార సొసైటీపై గత కొన్నేళ్లుగా వివాదాలు కొనసాగుతున్నాయి. 2011 నుంచి కొనసాగుతున్న ఈ సొసైటీపై పలువురు ఆరోపణలు చేస్తున్నారు.పట్టా భూములు, దేవదాయ భూములు ఉన్న చెరువుల్లో మత్స్యసొసైటీ ఏర్పాటుకు నిబంధనలు అనుమతించవని చెబుతూ, అయినప్పటికీ సంబంధిత అధికారులు అనుమతి ఇచ్చారని పట్టాదారులు ఆరోపిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సమస్యలు తలెత్తాయని వారు అంటున్నారు.వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామస్తులు చెరువులోకి దిగి చేపల వేట చేయడంతో సొసైటీకి లక్షల్లో నష్టం జరిగినట్లు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదులు చేయగా, అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు, సొసైటీ సభ్యులు కోరుతున్నారు.

## ఆటపాటలతోనే బాలల సర్వతోముఖాభివృద్ధి

**టీ మీడియా, ఏప్రిల్ 18, కొణిజర్ల** :చిన్న పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం వల్ల వారిలో మేధోవికాసం కలుగుతుందని, ఇది వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని రాజ్యాతండ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బాణోతు పుష్ప మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఆహారం అందించే సమయంలో కేవలం తినిపించడమే కాకుండా, వారికి నీతి కథలు చెబుతూ, సరదాగా సంభాషిస్తూ భోజనం పెట్టాలని సూచించారు. దీనివల్ల పిల్లల్లో ఆహారం పట్ల ఆసక్తి పెరగడమే కాకుండా తల్లిదండ్రులతో అనుబంధం బలపడుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ గుగులోతు నాగేశ్వరరావు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు , చిన్న పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెక్టార్ సూపర్వైజర్ డి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆట ఆధారిత అభ్యసన ప్రాముఖ్యతను వివరించారు. ఖరీదైన బొమ్మలే కాకుండా, స్థానికంగా లభించే వస్తువులతో బొమ్మలను తయారు చేసి పిల్లలకు పాఠాలు నేర్పే విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ టి. అనిత, ఆశా కార్యకర్త బి. భూలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

### కొణిజర్ల వ్యవసాయ శాఖ ..

ఉన్నాయి. పారదర్శకతను పాతరేసి, కేవలం కొందరి ప్రయోజనాల కోసమే వ్యవస్థ పనిచేస్తోందని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

**యూరియా పంపిణీలో 'సమయ' పాలన లేదా..**

ప్రస్తుత సాగు సీజన్‌లో యూరియా పంపిణీ రైతులకు నరకప్రాయంగా మారింది. ఎరువుల సరఫరాలో ప్రణాళికా లోపం వల్ల రైతులు గంటల తరబడి ఎండలో క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభావశీలురు, అనుచరులకు గుట్టుచప్పుడు కాకుండా ముందే ఎరువులు చేరుతున్నాయని, చిన్న, సన్నకారు రైతులకు మాత్రం 'స్టాక్ లేదనే' సమాధానం వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారుల మౌనం**


మండలంలో ఇంత జరుగుతున్నా, రైతులు మొత్తుకుంటున్నా ఉన్నతాధికారులు స్పందించకపోవడం వెనుక పెద్ద గూడుపుఠాణీనే ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బదిలీలు జరగకుండా అడ్డుపడుతున్న శక్తులు ఎవరు? ఈ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరు వెనుక ఎవరికి ఎంత 'ముడుపులు' అందుతున్నాయోనని రైతులు ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.టెన్యూర్ నిబంధనల ప్రకారం ఇక్కడ దీర్ఘకాలంగా కొనసాగుతున్న అధికారిని తక్షణమే బదిలీ చేయాలి.గత రబీ సీజన్ యూరియా పంపిణీలో జరిగిన అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి. మున్ముందు రానున్న పంట సీజన్లలో ఎరువుల కొరత లేకుండా, ఎటువంటి పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలి.వ్యవసాయ శాఖ మొద్దునిద్ర వీడకుంటే, రైతుల అసంతృప్తి ఉద్యమ రూపం దాల్చకముందే ప్రభుత్వం స్పందించాలని మండలం నుంచి డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

## మలబార్ గోల్డ్, డైమండ్స్

ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ (నఖక్ష్మిణ) బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రుద్ర రామకృష్ణ పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ తో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ పోలగాని మృతి

**-నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**



**టీ మీడియా, ఏప్రిల్ 18 , ఖమ్మం:** నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న పోలగాని శ్రీనివాసరావు (57) హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు 1995లో లో కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పనిచేశారు. ఇటీవల హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ఖమ్మం నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని ఖమ్మం నగర పరిధిలోని బోనకల్ రోడ్డులో గల ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్ లో గల ఆయన స్వగృహానికి తరలించారు. నిజాయితీకి నిబద్ధతకు పేరుగాంచిన శ్రీనివాసరావు విధుల నిర్వహణలో అటు అధికారులు మన్ననలు ఇటు ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. పోలీస్ శాఖలో ఆయన మంచి పేరు సంపాదించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఎండలను సైతం లెక్కచేయకుండా తన విధులు నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం మరింతగా క్షీణించింది. ఈ మేరకు శ్రీనివాసరావు హైదరాబాద్ తరలించగా అక్కడ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం ఉదయం ధంసలాపురంలో ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

**పలువురు ప్రముఖుల నివాళులు**

ట్రాఫి క్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న శ్రీనివాసరావు గౌడ్ మృతి చెందారని వార్త తెలుసుకొని పలువురు ప్రముఖులు నగర పరిధిలోని ధంసలాపురంలోని ఎస్సార్ హోమ్స్ లోని ఆయన స్వగృహం కి వెళ్లి పార్థివ దేహానికి నివాళు లర్పించారు. ఆయన మృతి పోలీస్ శాఖకు తీరనిలోటని ఆ శాఖ అధికారులు, గోపా సంఘ నాయకులు, తోటి ఉద్యోగులు కొనియాడారు. నిజాయితీకి మారు పేరని శ్రీనివాసరావుని ప్రశంసించారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ప్రతాపరెడ్డి, పోలీస్ శాఖ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, రిటైర్డ్ ఏవో నూతక్కి వెంకటేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎసిపి మల్లయ్య స్వామి గౌడ్, సీఐ రథం భాను ప్రకాష్ గౌడ్, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమర గాని వెంకటేశ్వర్లు గౌడ్, గోపా సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, సీనియర్ న్యాయవాది జేఏసీ చైర్మన్ బిచ్చాల తిరుమలరావు గౌడ్, గోపా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బెల్లంకొండ శరత్ గౌడ్ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ అమర గాని శ్రీనివాస్ గౌడ్ సైదులు గౌడ్ తదితరులు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ం అధికారి, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్ల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారం పకడ్బందీగా అమలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో**

**ప్రత్యేక కార్యాచరణ**




**టీ మీడియా, ఏప్రిల్ 18 , ఖమ్మం:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న 7 రోజుల సంక్షేమ వారాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సంక్షేమ శాఖల మరియు సంబంధిత శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకుల విద్యాలయాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల అభివృద్ధి కోసం క్విజ్, విద్యా విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని సూచించారు. అలాగే వసతి గృహాలలో అవసరమైన మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి వసతులు, విద్యా ప్రమాణాలపై చర్చించాలని తెలిపారు. విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, వేసవి శిబిరాలు, బడి బాట కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలోని 181 సంక్షేమ హాస్టళ్లలో ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలని, ప్రతి హాస్టల్‌కు ప్రత్యేక అధికారులను నియమించిన నేపథ్యంలో వారు రోజువారీగా కార్యక్రమాలలో పాల్గొని పర్యవేక్షణ చేయాలని సంబందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రస్తుతం 82 శాతం పూర్తయ్యిందని, రాష్ట్రంలో రెండవ స్థానంలో కొనసాగుతున్నామని, జూన్ 2వ తేదీలోగా 100 శాతం నమోదు పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సంక్షేమ వారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ శ్రీరాం, సంక్షేమశాఖ అధికారులు విజేత, జ్యోతి, నవీన్ బాబు, విజయలక్ష్మి, హౌసింగ్ శాఖ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ

**- అదనపు -కలెక్టర్ వేణుగోపాల్**



**టీ మీడియా, ఏప్రిల్ 18 , ఖమ్మం :**యాసంగి 2025–26 ధాన్యం కొనుగోలు పై అదనప కలెక్టర్ వేణుగోపాల్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లు, ఎఫ్సీఐ అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, అప్రమత్తతతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలో సుమారు 83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించి, అర్హమైన ధాన్యానికి మాత్రమే కొనుగోలు పత్రాలు, టోకెన్లు జారీ చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు రైతులు తెస్తున్నరాక్ష్మ–126 వరి రకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ రకంలో పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్య కారణంగా ఎఫ్‌సీఐ వద్ద బియ్యం ఆమోదం పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలియజేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్‌సీఐ వద్ద బియ్యం సజావుగా ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సంస్థలు రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉన్న నేపథ్యంలో రైతులు ఎండల సమయంలో కేంద్రాలకు రాకుండా, వాతావరణం చల్లబడిన తర్వాత ధాన్యాన్ని తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారురైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతికి అవసరమైన హమాలీలు, గోదాం స్థలాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు వరి కొనుగోలు సిబ్బందికి శిక్షణ అందించి, సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్య చందన, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి త్రినాధ్ బాబు, జిల్లా సహకార అధికారి రాజశేఖర్, ఎఫ్‌సీఐ అధికారులు వెంకట రమణ, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.